# బోధ, ఉపదేశములకు తోడ్పడునవి
# జాన్ కచెల్‌మన్, జూనియర్

## "అతని పేరు ఎల్కానా"
## (1 సమూ. 1:1)

ప్రాచీన హెబ్రీయులకు ఒకని పేరు ముఖ్యమైనదిగా నిలుస్తుంది. "ఎల్కానా" అంటే "దేవుడు కలిగియున్నాడు" అని అక్షరార్థం. ఈ పేరు యితనికి ఎంతగానో తగియున్నది.

1. దేవుడతని రూపాన్ని పొందాడు. అతడు చేసే పనులన్నీ దేవుని పట్లగల జాగరూకతను తెలుపుతాయి. అతనిని గమనిస్తే ఈ విషయం తేటతెల్ల మవుతుంది.
2. అతని పితృత్వాన్ని – (తండ్రిగా జీవించడాన్ని) దేవుడు సొంతం చేసికొన్నట్టున్నాడు. తన పిల్లలకు నడువవలసిన త్రోవను నేర్పించి, తనవంటి విశ్వాసాన్నీ బాధ్యతనూ వారియందు నిలిపాడు.
3. దేవుడు అతని వివాహాన్ని వశము చేసికొన్నాడు. హన్నాతో అతని బాంధవ్యం దయగలది, మర్యాదగలది, అర్థం చేసికొనేది, ప్రేమించునది, అక్కర కలిగినదై ఉంది.

## భక్తి వెల్లడి చేయబడింది
## (1 సమూ. 1:3)

దేవునియందలి ఎల్కానా యొక్క భక్తి మత సంబంధమైన ఆచరణలలోనే గాక అతని దైనిక అలవాట్లలో కూడ బయలుపరచబడింది. ఆ మనిషి యొక్క భక్తి ఈ దిగువవాటి యందు బయలుపరచబడింది:

1. అతని క్రమమైన, దృఢమైన, న్యాయ బుద్ధిగల మరియు విషయ పరిజ్ఞానం కలిగిన మతపరమైన ఆచరణలు (1:3, 4, 21).
2. దైవ మార్గంలో తన పిల్లలకు తర్ఫీదునిస్తూ, వారికి ఆ విధానంలో నడువ నేర్పించునట్లు అతని పూర్ణ భద్రత (1:4, 21).
3. హన్నా పట్ల అతనికున్న గాఢమైన ప్రేమ మమకారం (1:8).
4. బాధింపబడినవారి పట్ల అతని అక్కర, భద్రత, సున్నితమైన మనస్సు (1:8).

వారానికి ఏడు దినాలు దేవునియందు నిజంగా భయభక్తులు నిలువువానిని ఈ చర్యలు సూచిస్తూ ఉన్నాయి. ఈ విధంగా "పరిశుద్ధులు క్రీస్తును తమ హృదయాలలో ప్రభువుగా ప్రతిష్ఠించుకొనవలసిందిగా కోరబడ్డారు" (1 పేతురు 3:15).

## కుటుంబ ఆరాధన

## (1 సమూ. 1:4)

ప్రాచీనమైన ఈ కుటుంబంనుండి, వారి ఆరాధనా ఆచరణలలో ఐక్యముగా ఉన్న కుటుంబాలలోని ప్రాముఖ్యతను గమనించనగును.

1. కుటుంబపు ఆరాధన యొక్క ఆరంభ విషయాన్ని గమనించు – "ఎల్కానా బలియర్పించెను." తల్లిదండ్రులు లౌకిక ఉద్దేశాలను విస్మరించి దైవికమైన లక్ష్యాలను వెంటాడుతూ ఉండాలి.
2. తర్ఫీదు యొక్క అవసరతను గుర్తించు – "భాగములనిచ్చుట." చిన్న పిల్లలకు ఉపదేశం అవసరం దానిని యివ్వడానికి తల్లిదండ్రులు బాధ్యత కలిగినవారు.
3. దాని అవకాశం – "అందరికి" – చిన్నవానినుండి పెద్దవానివరకు ప్రతివాడును ఈ తర్ఫీదునందు నిమగ్నమై ఉండాలి. ఎవడును మినహాయింపు పొందడు – "అందరు"ను యిందులో పాలుపొందవచ్చు.

## "భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి"

## (1 సమూ. 1:5)

భార్యలారా, మీ భర్తలను ప్రేమించుడి అనే ఆజ్ఞ బైబిల్లో ఎక్కడను నేరుగా కన్పించదు. అయితే తమ భార్యలను ప్రేమించుడని భర్తలు ఆజ్ఞాపింపబడ్డారు (ఎఫెసీ. 5:25, 28). ఎందుకు? ఎందుకంటే, భార్యల ప్రేమ తిరిగి యిచ్చునదై యుంటుంది. ఆమె ప్రేమిస్తుంది భర్త ప్రేమిస్తాడు! ఎల్కానానుండి భర్త తన భార్యను ప్రేమించాలని నేర్చుకుంటాం.

1. ఉదార బుద్ధితో ఆమెను ప్రేమించు (1:5).
2. కన్పించే మమకారంతో ఆమెను ప్రేమించు (1:5).
3. ఆమె నిష్ఠురపడినప్పుడు ప్రేమించు (1:6).
4. నిరాశలో, ఉద్వేగంలో మునిగియున్నప్పుడు ప్రేమించు (1:7, 8).
5. తాను జరిగించునది సరిగా లేనట్టు కన్పించునప్పుడు ప్రేమించు (1:8).

## ఎల్కానా హన్నాను ప్రేమించినవాడు

## (1 సమూ. 1:5)

1. అతని ప్రేమ ప్రదర్శింపబడింది (1:5).
2. ఆమె శోధన కాలంలో అతని ప్రేమ ఆమెను బలపరచు మూలమైయుంది (1:5, 6).
3. అతని ప్రేమ మాటల రూపంలో చెప్పబడింది (1:8).
4. తన సంకల్పంతో తన భార్య సంకల్పం సరి తూగనప్పుడు తన భార్య యోచనను "అంగీకరించేలా" అతని ప్రేమ అతనికి సామర్థ్యం కలిగించింది (1:22).
5. అతని ప్రేమ తన భార్యతో సహకరించేలా అతని పురికొల్పింది (1:23).

## దేవునిపై అపార్థం

## (1 సమూ. 1:5, 6)

హన్నా గొడ్రాలుగా ఉన్న సంవత్సరాలు అపార్థానికి దారితీసాయి. అందులో ఒక ఉద్దేశం ఉంది. అయితే అది అర్థం కాలేదు. దేవునిపై అపార్థం కలిగింది. ఇక్కడ సూత్రమేమంటే దేవుని మార్గాలు మన మార్గాలవంటివి కావు. తరచుగా వాటిని మనం గ్రహించం (యెషయా 55:9).

1. ఆయన శిక్షించనప్పుడు శిక్షించుతున్నట్టు కొన్నిసార్లు దేవుడు అపార్థం కలిగిస్తాడు.
2. ఆయన పక్షపాతం చూపనప్పుడు దేవుడు పక్షపాతం చూపుతున్నట్టు కొన్నిసార్లు అపార్థం కలిగిస్తాడు.
3. ఆయన అక్కడ ఉండగా దేవుడు హాజరు కానట్టు కొన్నిసార్లు అపార్థమౌతుంది (1:11).
4. పాపపు ఆచరణలను చూచి చూడకుండ ఉండడాన్ని గూర్చి ప్రజలు కొన్నిసార్లు అపార్థం చేసికొని, “నా జీవితానికి దేవుని చిత్తం యిదే అయ్యుంటుంది” అని అంటారు!

వాస్తవానికి, దేవుని నిజంగా అపార్థం చేసికొన్నప్పుడు ఆయన నిందించబడతాడు. అపార్థం దిద్దబడిందంటే, సమస్తం తేటపరచబడుతుంది. దేవునికి సమర్పించడానికి హన్నా సిద్ధపడేవరకు తాను కోరుకున్న కుమారుడు ఆమెకు యివ్వబడలేదు. దేవుని చిత్తాన్ని అపార్థం చేసికొనడంవలనను, విశ్వాసం కొదువై ఉండడంవలనను బాధ, దుఃఖము కలిగించబడుతుంది! శోధనగాని, శ్రమగాని ఎప్పుడైనా సంభవించితే దేవుని అపార్థం చేసికొనకుండ భద్రపడదాం (యోబు 9:1–12; 5:8; 13:15).

## మనోవ్యాకులతకు సాధారణ కారణాలు

## (1 సమూ. 1:7)

హన్నా నిరాశ ఊబిలో చిక్కుకొనియుంది; ఆమె నిరుత్సాహంలో మునిగియుంది (1:8బి, 10, 15). తన జీవితంలో ఈ చింతనను కలిగించినదేమి?

1. విసిగించుతున్న పెనిన్నా అనే వ్యక్తి (1:7)
2. పిల్లలు లేనందున జీవితంలో సంపూర్ణ విఫలురాలు అనే భావన (1:2, 5, 6; భీతీ. 1:16).
3. దేవుని చిత్తం యొక్క అవగాహన లేమి (1:5బి, 6బి, 11).
4. భుజింప నిరాకరించినప్పుడు శారీరిక గమనిక లేమి (1:7బి).

తన విషయమై నిజంగా చింతించే ప్రేమగల భర్త మాటను ఆలకించడాన్ని బట్టి ఆ నిరాశ ఊబిలోనుండి హన్నా పైకిలేచింది (1:8). ఆమె “లేచి” పని కలిగియుండి, భుజించి తన్ను పోషించుకున్నది (1:9). యెహోవాకు ఆమె గట్టిగా మొర పెట్టింది (1:10). తన సమస్యను దేవునికి అప్పగించింది. అది నిజానికి ఆమెకు చాలాపెద్ద

సమస్య, తనకు తానే పరిష్కరించుకోవాలని ప్రయత్నించింది కూడ. దేవునియందు నమ్మికయుంచి నిరుత్సాహాన్ని, విధిని అనుదిన జీవితంలో జయించువారికి మహిమా యుక్తమైన తుది పలుకు వేచియుంటుంది (2:20, 21).

## నెమ్మదిని చూపే మార్గ పటం

## (1 సమూ. 1:9-18)

హన్నా సరిగా బోధింపబడినట్టుంది. ఆమె హృదయం దుఃఖ భరితమైయుంది (1:8); ఆమె బహుగా వేదనపడింది (1:10); ఆమె ఆత్మ ధైర్యం అణచబడింది (1:15). ఆమె పోరాటంలో ఉంది. అయితే అందులో ఆమె సజీవంగా ఉంది! మనోవ్యాకులత అనే చీకటినుండి ఆమె పగటి వెలుగులోనికి వచ్చింది. అది ఎలా సంభవించింది?

1. ఆమె ఆరాధనకు వెళ్లింది (1:9).
2. దేవుని ఆమె బలమైన ఆసక్తితో కూడిన ప్రార్థన చేసింది (1:10, 15).
3. "తనకు కలిగియున్న శ్రమను" ఆయన మీద మోపి దేవుని ఆశీర్వాదాల కొరకు ఆమె వేడుకొంది (1:11).
4. ఒకానొక పని చేయడానికి ఆమె వ్యక్తిగతమైన బాధ్యతను స్వీకరించింది (1:11).
5. తనకు కలిగిన వేదనను, మరియు తన అవసరతను ఆమె తెరిచి చూపింది (1:14-16).
6. తన భారం తీసివేయబడినట్టును, ఆమె "నాటినుండి దుఃఖముఖిగానుండుట మానెను" (1:18; యిర్మీయా 31:13బితో పోల్చు).

## హెచ్చరించునట్టి ఆచరణ

## (1 సమూ. 1:12-18)

ప్రశాంతకరమైన ప్రత్యక్ష గుడారపు వాతావరణంలో కలతచెందిన హన్నా తన హృదయాన్ని దేవుని సముఖంలో కుమ్మరించింది. ఏలీ ఆమె యొక్క పైరూపాన్ని చూచి ఆమె అంతరంగాన్ని తప్పుగా నిర్ణయించాడు. నేడు ఈ దోషం అనేకులవలన జరుగుతుంది. వాస్తవాలన్నిటిని ఎరుగకుండ ఒక వ్యక్తి మరి యొక వ్యక్తిని గూర్చి నిర్ణయించడంలో హెచ్చరిక చూపాలి.

1. తప్పుగా ఉన్న తీర్మానాలకు ఒకరు దూకవచ్చు (1:14).
2. భారభరితంగా ఉన్న హృదయానికి ఒకరు యింకను అధికమైన విపత్తును జతచేయవచ్చు. తాను విఫలి అనే భావన హన్నాకు అంతకు ముందే ఉంది. ఇప్పుడు "పనికిమాలినదైనట్టు" అనుకునేలా జరిగింది (1:16).
3. ఒకరు తేలికగా చూడవచ్చు – హన్నా యొక్క శీలాన్ని గూర్చి అనవసరమైన ప్రశ్నలు ఉద్భవించేలా అది చేసింది (1:16).
4. హృదయాన్ని చూడ ప్రయత్నించడంలో ఒకరు విఫలులు కావచ్చు (1:15).

5. కఠినమైన, తొందరపాటుతో కూడిన, తీవ్రమైన సహృదయం లేని స్వభావాన్ని ఒకరు బయలుపరచవచ్చు.

ఏలీ ఎంతగా తప్పు చేశాడో, తన దోషాన్ని గుర్తించినప్పుడు అతడు అంతగా మారిపోయాడు. అతడు హన్నా యొక్క సహాయానికి వచ్చి ఆమెను ప్రోత్సహించాడు (1:17, 18). అతడు ఒక ముఖ్యమైన పాఠాన్ని నేర్చుకున్నాడు.

## "యెహోవా ఆమెను జ్ఞాపకము చేసికొనెను"

## (1 సమూ. 1:19)

హన్నా యొక్క తీవ్రమైన విన్నపం (1:11), క్లుప్తమైన ప్రతిపాదనతో బదులిచ్చింది. దేవుడు ఆమెను ఎందుకు జ్ఞాపకం చేసికొన్నాడు? ఆమె విశ్వాసము, ప్రార్థన, వేదన, బాధలను బట్టి. ఇందులో ఉన్న ఆదరణ ఏమి?

1. పోరాటాల మధ్యలో, దేవుడు మనలను జ్ఞాపకము చేసికొని మన అవసరతలను తీర్చుతాడు (రోమా 8:28; 1 కొరింథీ. 10:13; కీర్తన. 34:15-20).
2. మనం అల్పులంగా కనబడినప్పుడు, దేవుడు మనలను తప్పించును (సామె. 11:8).
3. నరుడు మరువవచ్చు, తరచుగా మరచిపోతాడు, కాని దేవుడు మరువడు (కీర్తన. 37:28).

ద్వితీయో. 4:31; ఆది. 19:29; కీర్తన. 50:15లను చదువు. దేవుని జ్ఞాపక శక్తి ఎంత గొప్పదైయుందో, "జ్ఞాపకము చేసికొనను" అనే ఆయన శక్తియు అంతే గొప్పదైయుంది (యిర్మీయా 31:34; హెబ్రీ. 8:12; 10:17).

## "యెహోవా దయచేసెను"

## (1 సమూ. 1:27)

ఈ పద ప్రయోగంలో ఆత్మ సంబంధమైన ఎంతటి లోతున్నది! ఇది హన్నా హృదయం యొక్క గొప్ప ప్రత్యక్షతగా ఉంది.

1. మనలను పడకుండ నిలపడానికిగాను, అది దేవునియందలి నమ్మికను, ఆయనపై ఆధారపడడాన్ని బయలుపరచుతోంది. దేవుడు అనుగ్రహిస్తాడు!
2. అవసరాలు మరియు కోర్కెలు ఎరుకపరచే హృదయాన్ని అది బయలుపరచు తోంది. దేవుడు విని బదులిస్తాడు!
3. మానవ సామర్థ్యంపై విశ్వాస లేమిని అది బయలుపరచుతోంది. నరుడు చేయలేని వాటిని దేవుడు చేయగలడు!
4. గొప్ప దాతయైన దేవుని అర్థం చేసికొన్నవానిని అది బయలుపరచుతోంది. దేవుడు దయచేయగోరతాడు!

## ప్రార్థనయందు బలమైన అభయం

## (1 సమూ. 1:27)

దేవుని ప్రార్థిస్తే మనకు ధైర్యం కలుగుతుంది! దేవుడు ఆలకించి మన ప్రార్థనలకు జవాబిస్తాడు (ఎఫెసీ. 3:20; హెబ్రీ. 4:16). తన ప్రార్థనలయందు హన్నా అంతటి బలమైన నిశ్చయత ఎందుకు కలిగియుంది?

1. తన వేదన విషయం దేవుడు లక్ష్యం కలిగియున్నట్టు ఆమెకు తెలుసు (1:10).
2. తన హృదయం యథార్థమై, కేంద్రీకృతమై, దేవునికి తెరువబడియున్నట్టు ఆమెకు తెలుసు (1:15).
3. యథార్థమైన ప్రార్థనవలన కలిగే అంతరంగపు సంతోషము సమాధానాన్ని గూర్చి ఆమె ఎరుగు (1:18).
4. దేవుని కరుణా హస్తమునందు నమ్మికయుంచి పనిచేయనామె తీర్మానించుకొన్నది (1:11, 12, 22).
5. ప్రార్థనా శక్తియందు ఆమెకు విశ్వాసము, నమ్మిక, ఒప్పుదల, తీర్మానం ఉంది.
6. ప్రార్థనలకు బదులు వచ్చినప్పుడు తాను కృతజ్ఞతాస్తుతులు చెల్లించినప్పుడు ప్రార్థనయందలి ఆమె నిశ్చయత బలపరచబడింది. దేవుడు ప్రసాదించినప్పుడు ఆమె ఊరకుండలేదు!

## విజయవంతంగా పెంచుట

## (1 సమూ. 1:28)

తప్పు మార్గమున నడిచే బిడ్డ విషయమై తల్లిదండ్రులకుండే వేదనను వ్యక్తపరచడానికి మాటలు చాలవు. పిల్లలను పెంచడంలో తల్లిదండ్రుల విజయానికి నిశ్చయమైన గ్యారంటీనిచ్చే రోజు ఏదీ లేకపోగా, తల్లిదండ్రులు కొన్ని సూత్రాలను అనుసరించ వలసియుంటుంది.

1. ప్రతి బిడ్డయు దేవునివలన కలిగిన బహుమానమైనందున, తల్లిదండ్రుల బాధ్యతలో ఉన్న గొప్పతనాన్ని గమనించు! (1:27).
2. యవ్వన చిగురించే హృదయాలలో ముఖ్యమైన ఆత్మ సంబంధమైన సూత్రాలను పదిలపరచడంలో గల ఆవశ్యకతను గుర్తించు (1:24).
3. ప్రతి బిడ్డను ప్రభువునకు "సమర్పించునట్టు" సమయాన్ని, శక్తినీ ఉపయోగించు (1:28).
4. దీర్ఘ ప్రయాసల్లో దేవుని సేవించు బాధ్యత లేక కర్తవ్యాన్ని పసివానిలో ముద్రగా నాటు (1:28).

తాము ఎరిగిన దానిని మాత్రమే తల్లిదండ్రులు నేర్పించగలరు. వారు కలిగియున్న స్వభావ లక్షణాలనే వారు ప్రదర్శింపగలరు. వారు దేవునియందు ఎంతగా భయభక్తులు కలిగియున్నారో అంతవరకే వారు తమ పిల్లల హృదయాల్లో నాటగలరు. అందువలన

మాటలోను, కార్యంలోను తల్లిదండ్రులు దైవభక్తిగలవారై జీవించుటకు నిశ్చయత కలిగియుండాలి.

## యెరోహాము కుమారుడైన ఎల్కానా

## (1 సమూ. 1:1-28)

1. మత నిష్ఠగల మనుష్యుడు (1:3–6, 21).
2. మత సంబంధంగా తమ పిల్లల పెంపకంలో ఆసక్తి కనుపరచిన తండ్రి (1:4, 22, 23).
3. దేవుని వివాహపు చట్టాలకు అవిధేయుడైనందున కుటుంబ విభజనను గుర్తించిన భర్త (1:2, 6).
4. దేవునికి యిచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తీర్మానంగల పురుషుడు (1:21).
5. మాటలోను క్రియలోను తన భార్యకే ప్రేమను ప్రదర్శించిన మనుష్యుడు (1:8).

## తండ్రిని గౌరవింపజేయునది ఏది

## (1 సమూ. 1:1-28)

1. దేవునియెడల తనకున్న గౌరవం భయము భక్తి (1:3).
2. క్రమమైన అలవాటుతో కూడిన ఆత్మ సంబంధమైన స్థితి (1:3).
3. కుటుంబం పట్ల దైవభక్తిని ప్రదర్శించడం (1:4, 21).
4. కనుపించేటట్టు తన భార్యపట్లగల ప్రేమను బహిరంగంగ ప్రదర్శించడం (1:5, 8).
5. తన భార్యతో సహకారము, సహవాసము (1:23).
6. దేవుని వాక్యమందు బహిర్గతమైన నమ్మిక (1:23బి).

## ఈనాటి మనుష్యులకు మొదటి ప్రాధాన్యతలు

## (1 సమూ. 1:1-28)

1. దేవునియందు నమ్మకముంచు, దేవుని ఆరాధించు, మరియు దేవునికి యిచ్చిన మాటను నిలబెట్టుకొను మనిషిగా ఉండు.
2. మాటలోను క్రియలోను నీ భార్యను ప్రోత్సహించు భర్తగా ఉండు (1:5, 8).
3. మత సంబంధమైన ఆసక్తి, దేవునియందలి సమర్పణా జీవితం కలిగి ఉండేలా పిల్లలయందు భక్తిని పెంపొందించే తండ్రిగా గురి కలిగియుండు (1:4, 21, 28).

## తల్లి యొక్క బహు ముఖత్వం

## (1 సమూ. 1:1-2:19)

1. విసిగింపబడుటవలన పరిమితులవలన పోరాటంతోను దుఃఖంతోను మొనతేలిన ముఖం ఆమెకుంది. దాన్ని అదుపులో ఉంచుకొనడానికి ఆమెకు శక్తి లేదు (1:2-7).
2. ఆరాధన కూడికల్లో స్తుతిని, భక్తిని కనుపరచే ముఖం ఆమెకుంది (1:5).
3. తన ఆత్మను దేవునియెదుట కుమ్మరించి, ఆయన సహాయాన్ని అర్థించినప్పుడు, అక్కరగల ముఖం ఆమెకుంది (1:9-18).
4. జీవితానికి ఒక ఉద్దేశమును, అర్థమును ఉన్నట్టు తాను గ్రహించినప్పుడు, ఆనందమును, నెరవేర్పుగల ముఖం ఆమెకుంది (1:20).
5. చిన్న బిడ్డను లక్ష్యం చేస్తూ వాని అవసరతలను అనుదినం తీర్చుతున్నప్పుడు, మృదువైన మమకారం గల ముఖం ఆమెకుంది (1:22, 23).
6. బిడ్డ రక్షణకు కట్టిన పై బట్ట తెగి, తన మార్గంలో బిడ్డ వెళ్లవలసి వచ్చినప్పుడు ఎడబాటు యొక్క దుఃఖాన్ని ప్రతిబింబించగల ముఖం ఆమెకుంది (2:11).
7. బిడ్డ పెద్దవాడై, సరియైన తన స్థానంలో నిలిచి ఫలభరితమైన సాంఘీక జీవితాన్ని కొనసాగిస్తున్నప్పుడు, ప్రేమాతిశయంగల ముఖం ఆమెకుంది (2:19).

తల్లికున్న బహు ముఖాలలో సౌందర్యముంది. ఈ సౌందర్యం కాలాన్ని బట్టి తగ్గింపబడదు. ముడతపడి చెడిపోదు, లేక వయస్సును బట్టి కళంకము చెందదు. బిడ్డయొక్క కలతచెందిన హృదయాన్ని నిమ్మళింపజేసి, బిడ్డ యొక్క తుఫానులను అణగగొట్టి, ధైర్యమైన భద్రతను యిస్తుంది. తల్లి యొక్క బహు ముఖాలున్న చిరకాలం స్మృతిగా నిలుస్తాయి. ఆమె మరణములో కన్నులు మూసినప్పుడు - ఆమె బహు ముఖత్వం మరొకటి గుర్తు చేయబడుతుంది - ప్రభువు యొక్క భద్రతలో ఆమె నిదురిస్తుంది గనుక, లోకాతీతమైన శాంతి, కలతచెందని విశ్రాంతిగల ముఖాన్ని ప్రదర్శిస్తుంది. ఉదార బుద్ధితో చేసిన ఆమె కార్యాలు శాంతి నిద్రను ఆమెకు తెస్తాయి! తల్లి బహు ముఖత్వాన్ని జ్ఞప్తి చేసుకోడంకంటే గొప్ప దీవెన మరేదీలేదు!

## ఎల్కానా, దైవ భక్తిగల తండ్రి

## (1 సమూ. 1:1-2:21)

1. తన కుటుంబం ఎదుట దైవ భక్తిగలవాడుగా జీవించిన తండ్రి (1:3).
2. దేవునితో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవలసిన అవసరతను తన పిల్లలకు బోధించిన తండ్రియతడు (1:21).
3. అతడు కుటుంబ మతాన్ని ప్రోత్సహించిన తండ్రి (1:4, 21).
4. అతడు తన భార్యపట్ల నిజమైన ప్రేమను తన పిల్లలయెదుట ప్రదర్శించిన తండ్రియైయున్నాడు (1:8).

5. అతడు తన పిల్లలకొరకు ఆత్మ సంబంధమైన పరిచర్యను వెదకిన తండ్రియై యున్నాడు (1:28).

## హన్నా, మాతృత్వానికి జ్ఞాపక చిహ్నం

## (1 సమూ. 1:1-2:21)

1. దేవునియందలి విశ్వాసానికి జ్ఞాపక చిహ్నం. సందేహము, నిరాశచే కొట్టబడి నప్పుడు ఆమె దేవుని తట్టు తిరిగింది (1:9–18; 2:1–10).
2. శోధనలలో ఓర్పుకు జ్ఞాపక చిహ్నం (1:7). చాల కాలంవరకు హన్నా గొడ్రాలిగా సతమతమయ్యింది.
3. పిల్లలపట్ల చూపిన శ్రద్ధకు జ్ఞాపక చిహ్నం (1:22; 2:19). ఆమె సమూయేలును ప్రేమించి అతనిపట్ల శ్రద్ధ తీసికొన్నది.
4. త్యాగమునకు జ్ఞాపక చిహ్నం (1:28). ప్రశస్తమైన తన కుమారుని దేవుని సేవించడానికి సమర్పించ నిష్టపడింది.
5. బిడ్డలను పెంచడానికి జ్ఞాపక చిహ్నం (1:28). తన కుమారునిపట్ల ఒకే ఒక లక్ష్యము కలిగి ఉంది. అతడు నిరంతరం దేవుని యింట నివసించడమే ఆ లక్ష్యం (1:22).

## హన్నా, ఆదర్శమైన తల్లిని గూర్చిన దేవుని ఉద్దేశం

## (1 సమూ. 1:1-2:21)

1. ఆమె శ్రద్ధగా ప్రార్థించుచూ, తన పిల్లలకొరకు దేవుని ఎదుట తన హృదయాన్ని కుమ్మరించుచూ ఉండేది (1:10–18).
2. తన పిల్లలలో ఉండి వారిని పెంచడంలో (పోషించడంలో) గల ప్రాముఖ్యతను ఆమె గ్రహించింది (1:21, 22).
3. అన్నిటిని మించి ఆమె జీవితంలో ఒక లక్ష్యముంది – ఆమె పిల్లలు ఎల్లప్పుడు దేవుని యింటిలో నివసించడం (1:22బి, 28; 2:20).
4. తన భర్త తన అభిప్రాయాన్ని – ఆలోచనను గౌరవించునట్లు ఆమె మసలుకొంటూ ఉండేది (1:23).
5. దేవుని శక్తిపై ఆమెకు చలించని విశ్వాసముండేది (1:27: 2:1–10).
6. పిల్లలపై తనకున్న ప్రేమను, శ్రద్ధను తెలియపరచుకొనడానికి ఆమెకు సరళమైన తగిన మార్గాలు ఉండేవి (2:19).

## దేవుని ఆశీర్వాదములు

## (1 సమూ. 2:1)

1. హృదయం సంతుష్టి చెంది, సంతోషించి, ఆనందంతో నిండుతుంది.
2. బలము స్థిరత్వము అత్యధికం అవుతాయి.
3. విశ్వాసాన్ని బట్టి భక్తిహీనులు నిందించబడ్డారు.

ఈ ఆశీర్వాదములు ఎందుకు వస్తాయి? "దేవుడైన" యెహోవాయందలి రక్షణను బట్టి.

## మత సంబంధులైనట్టు నటించువారు

## (1 సమూ. 2:12-17, 22-36)

మత సంబంధులైనట్లు అనే వర్ణన ఏలి కుమారులకు తగినట్టుంది (2 పేతురు 2:10-19ని పోల్చి చూడు).

1. మత సంబంధమైన యోగ్యతా పత్రాలు వారికి ఉన్నా, వారు దేవుని ఎరుగరు (2:12).
2. యోగ్యమైన వృత్తిలో వారు పని చేసినా, వారు అయోగ్యులు (2:12).
3. ఎదురులేని విధేయతను వారు ప్రదర్శించడానికి బదులు, అవిధేయులుగా ఉన్నారు (2:13-17).
4. అవినీతి తమను పాలించేటట్టు వారు అంగీకరించారు (2:22).
5. వారి విధి మరణము, నాశనము మరియు శిక్ష (2:34).

## ఏలీ, సాతాను పిల్లలుగల దైవజనుడు

## (1 సమూ. 2:12-4:22)

తల్లిదండ్రులందరు భయపడవలసిన హృదయ పరితాపకరమైన పరిస్థితి యిది. వారి ప్రత్యక్ష గుడార సంబంధమైన కార్యాలలో ఏలీకిని అతని కుమారులకును గల తారతమ్యాన్ని చూడు (1:4; 2:13, 14), మందసం విషయంలో వ్యత్యాసాన్ని చూడు (4:3, 4; 4:13, 18ఎ), ఇతరుల పట్లనున్న (2:16; 2:25), ప్రతిచర్యలను, దేవుని గూర్చిన భావనలో వ్యత్యాసాన్ని గమనించు (2:17; 2:25).

ఆలాటి భయంకరమైన పరిస్థితి ఉండడంలో రెండు విషయాలు పూచీ పడియున్నట్టు గోచరిస్తున్నాయి: గారాబంగా బిడ్డలను పెంచడం (3:13; 2:25), తల్లిదండ్రుల నడిపింపు లేకుండ బిడ్డలు తమ సొంత నిర్ణయాలు చేసికొనేలా వదలిపెట్టడం (2:12, 17, 25; 3:13). దేవుని పట్ల పరస్పర గౌరవాన్ని పంచుకొనక ఉండినప్పుడు తీరని నష్టం వాటిల్లుతుంది.

1. కుటుంబ గౌరవం లయపరచబడుతుంది (2:22-24).

2. సంఘర్షణలు ఏర్పడి అవి బలీయమౌతాయి (2:25).
3. దేవునియందలి భయభక్తి కుటుంబంలో రాజీ చేయబడుతుంది (2:29). ("నీవు" అనే పదం ఏలీని, అతని కుమారులను సూచిస్తుంది.)
4. కుటుంబం యొక్క పిత్రార్జితం విచారంగాను, దుఃఖంగాను మిగిలిపోతుంది (2:33; 4:13-17).

అలాటి కుటుంబం తరచుగా దేవుని మహిమను పోగొడుతుంది (4:19-22). ఆధునిక కుటుంబాలు ఏలీ, అతని కుమారులవలె దుస్థితిలోనికి దిగజారిపోవడం చూస్తుంటే ఎంత దుఃఖకరంగా ఉంటుంది!

## గంభీరమైన వాస్తవాలు

## (1 సమూ. 2:13-17)

1. దైవభక్తిగల తల్లిదండ్రులచే పెంచబడిన పిల్లలు నిర్దేవులు కావచ్చు (2:12).
2. మత సంబంధమైన నాయకులు దేవుని కొరకు కాక తమకొరకు బ్రదకవచ్చు (2:15).
3. ఆరాధనా అభ్యాసం దీవెనగాక శాపం కావచ్చు (2:17).

## అవమానకరమైన ఫలితం

## (1 సమూ. 2:17)

యెహోవా బలులను జనులు అసహ్యించుకునేటట్లు ఏలీ కుమారులు చేశారు. "యెహోవాకు నైవేద్యము చేయుటయందు అసహ్యపడుటకు" ఆ యౌవనులు కారకులయ్యారు. ఆ ప్రతిపాదన ఎంత దుఃఖకరంగా ఉంది! - దేవునికి చేసే ఆరాధన మరియు బలులను గూర్చి చెడుగా మాట్లాడుకునేలా చేయడం. ఇది ఎలా జరిగింపబడింది?

1. వారు కేవలం తమయందే లక్ష్యంగలవారై దేనిని లెక్కచేయక తమ ఆనందాన్నే కోరుకున్నారు.
2. వారు దేవుని ఉపదేశాలను గౌరవించలేకపోయిరి (అమర్యాదగా చూచారు).
3. తమ తండ్రి ఉపదేశాలను తిరస్కారంతో చూచారు.
4. తమ ప్రభావం ఫలితాలు ఏ విధంగా ఉంటాయో వారు లక్ష్యపెట్టక పోయారు.

ఈలాటి అవమానకరమైన ఫలితమే మన జీవితాల్లో కూడా చూడవచ్చు. క్రీస్తు ఆయన సంఘం పేరు దూషింపబడేలా మనం ఏమైనా చేస్తున్నామా లేక జరుగ సమ్మతిస్తున్నామా? దేవుని బలుల విషయంలో అపకీర్తి తెచ్చాననే మాట తీర్పు దినమందు నిలిచి వినడం ఎంత భయంకరంగా ఉంటుంది?

## "మరియు సమూయేలు ఎదిగెను"

## (1 సమూ. 2:21)

సమూయేలు వృద్ధిలోని మూడు రిఫరెన్సుల్లో (2:21, 26; 3:19), దేవునికి అంకితం చేయబడిన విధానంలో మొదట యెదుగుదల కన్పిస్తుంది. ఎందువలన?

1. అతని తల్లిదండ్రుల తర్ఫీదువలన
2. ప్రత్యక్ష గుడారంలో అతడు ఎల్లప్పుడు హాజరవ్వడంవలన
3. తన సాటి మానవులయెడల నమ్మకమైన యథార్థత కలిగియుండడంవలన
4 తన ఆరంభ సంవత్సరాలలో దేవుని చట్టాన్ని గూర్చి బోధింపబడాలనే తీవ్రమైన అక్కరవలన

## తండ్రి యొక్క హితోపదేశం తిరస్కరించబడింది

## (1 సమూ. 2:22-25)

ఏలీ యొక్క ఏ ఉపదేశాలు అతని కుమారులచే తిరస్కరించబడ్డాయి?

1. నీతిని గూర్చిన అతని ఉపదేశాలు (2:22)
2. దేవుని గూర్చిన అతని ఉపదేశాలు (2:12)
3. దేవుని ఆరాధనను గూర్చిన అతని ఉపదేశాలు (2:13-17)

తమ తండ్రి యొక్క హితోపదేశాన్ని వారు నిరాకరించినందున, శిక్ష వారికొరకు వేచియుంది (2:25బి).

## పాపంతో ఎదుర్కొనడం

## (1 సమూ. 2:22-25)

1. పాపం బయటపడుతుంది, దాన్ని ఎదుర్కొనడం తటస్థించుతోంది, ఎందుకంటె, పాపం శాశ్వతంగా దాగిఉండనేరదు (2:22, 23).
2. పాపాన్ని గూర్చిన వార్త వేగంగాను, దూరంగాను పయనిస్తుంది (2:24).
3. ఒకడు దేవునికి విరోధంగా పాపం చేసి, మారుమనస్సు పొంద నిరాకరించి నట్టయితే, క్షమాపణ అసాధ్యమౌతుంది! ఇక నిరీక్షణయే ఉండదు (2:25ఎ).
4. ఏ విధమైన ఎదుర్కోలు లేకుండ పాపం కొనసాగేలా సమ్మతించినా, అది సంభవించినప్పుడు, అది నిష్ఫలమౌతుంది (2:25బి; 3:13).

## తండ్రి యొక్క లోపాలు

## (1 సమూ. 2:27-36)

తమ పిల్లలను పెంచడంలో ఏమి చేయకూడదో తండ్రిగా ఏలీ యొక్క లోపము బయలుపరచుతోంది.

1. దేవుని ఆజ్ఞలను తేలికగా తీసికొనవద్దు (2:27–29ఎ).
2. దేవునికంటె అధికంగా పిల్లలను ఘనపరచవద్దు; వారు పాపము చేసినట్టయితే, వారిని సమర్థించడానికి సాకులను సమ్మతించవద్దు (2:29బి).
3. బిడ్డ చేసే చెడు కార్యాలలో పాలుపంచుకోవద్దు (2:29సి).
4. బిడ్డలను పెంచే నీ పాత్రను తేలికగా తీసికొనవద్దు; నీ పిల్లలకు తర్ఫీదునిచ్చే విధానం అనేకులపై బలీయమైన ప్రభావాన్ని కనుపరచుతోంది (2:30–36).

## దేవుని ఆజ్ఞలను ఆగ్రహించుట

## (1 సమూ. 2:29)

"వాటియెడల ఆగ్రహించునట్టు నిన్ను చేసేది ఏమి?" (2:29; NEB). ఇక్కడ నమ్మశక్యంకాని ఒక గద్దింపు యివ్వబడింది. దేవుని ఆజ్ఞలను తృణీకరించినట్టు ఏలీ ఎందుకు నేరస్థుడుకావాలి?

1. తన హృదయంలో దేవునికి యివ్వవలసిన స్థానంలో ఏలీ తన కుమారులను నిలిపాడు. తన కుమారులను నిలుపుకొనడానికి గాను ఏలీ తన హృదయంలో దేవునికి రెండవ స్థానాన్ని యిచ్చాడు. అయితే అతడు తన హృదయంలోనుండి దేవుని తన కుమారులను సహా పోగొట్టుకున్నాడు!
2. తన మనస్సులో తాను కలిగియున్న తీవ్రతను అతడు నిలుపుకొన్నాడు కాదు. యాజకుడుగా ఉండే తన అంతస్థును తన జీవితంలో తప్పుగా ఉపయోగించు కున్నాడు. యాజకుడుగా దేవునికి అర్పించబడే బలులు సక్రమంగా జరుగవలసిన అక్కర అతడు ఎక్కువగా కలిగియుండవలసినవాడైయున్నాడు.
3. క్రమశిక్షణగా ఉండే ఆలోచనలను అతడు యిష్టపడలేదు.

## దేవుని పట్ల మానవుని జవాబుదారీతనం

## (1 సమూ. 2:29)

ఏలీ "ఎందుకు?" అనే ప్రవక్త ప్రశ్నను ఎదుర్కొన్నాడు. అతడు తన స్వభావానికిని, చర్యలకును లెక్క చెప్పాలని అతనికి పిలుపునిచ్చాడు (2 కొరింథీ. 5:10). మనం దేని విషయంలో లెక్క చెప్పవలసియుంటుంది?

1. దేవుని ఆరాధన ఆచరణల విషయంలో మనం క్రమమైన విధంగా ("బలులు," "అర్పణల") ఉండడానికి.

2. దేవునికి క్రీస్తుకును ప్రధానత్వం ("గౌరవం") యివ్వడానికి.
3. అత్యాశకు ("క్రొవ్వజేసికొంటూ").

## దేవుని పిలుపు

## (1 సమూ. 3:1-10)

1. మూర్ఖత్వంవలన ఆయన పిలుపును అపార్థం చేసికోవచ్చు (3:7).
2. ఆయన పిలుపుకు బదులివ్వడానికి తరచుగా యితరుల సహాయం అవసరమై యుంటుంది (3:9).
3. ఆయన పిలుపు యథార్థతను, లోబడుటను కోరుతుంది (3:10).

## దేవుని పిలుపుకు బదులిచ్చుట

## (1 సమూ. 3:10)

దేవుని పిలుపుకు అంగీకారమైన బదులు యిదే:

1. మనమీద దేవునికున్న నిజమైన హక్కును గుర్తించడం ("మాట్లాడు")
2. యథార్థంగా ఆలకించడానికి ఇష్టపడడం ("ఆలకించడం")
3. అణకువ కలిగి సేవించుటకు లోబడడం ("నీ దాసుడు")

## దేవుని వాక్యాన్ని బిగబట్టడం

## (1 సమూ. 3:15)

1. కారణం – శిక్షా విధిలో ఉన్న వారిపట్ల ప్రేమ భయము
2. కార్యం – దేవుని వాక్యాన్ని దాచి – అది ఏం తెలుపుతుందో చెప్పక పోవడం
3. అపరాధం – శిక్ష
4. శ్రేష్ఠమైన విధానం – దేనిని దాచక ప్రతిదాన్ని చెప్పే ధైర్యం

## దేవునికి రాజీనామా

## (1 సమూ. 3:18)

1. అది చాలా ఆలస్యంగా వచ్చింది. ఏలీ కుమారులు పెద్దవారై తమ యిష్టాలను తీర్మానించుకునే స్థితికి చేరుకున్నారు. రాజీనామ ముందుగా వచ్చినట్టయితే, వారి జీవితాలు వేరుగా ఉండేయే.
2. అది దుఃఖకరంగా వచ్చింది. విషాధకరంగా వాతావరణము మారిపోయింది; తీర్మానం తిరుగులేనిదిగా ఉంది. ఏలీ ముందుగా దేవునిపట్ల రాజీనామా చేసియుంటే, అతడు సంతోషాన్ని మరియు ఆనందాన్ని కనుగొనియుండేవాడు.

3. అది వ్యర్థతనుండి వచ్చింది. ఏలీ ఒంటరిగా, దేవుడు లేకుండ దానికొరకు ప్రయత్నించాడు – అతడు ఎంత గందరగోళం చేశాడో! ఇప్పుడు, సంపూర్ణ నిరీక్షణ లేని స్థితి, అతడు తన నిష్ప్రయోజనత్వాన్ని అంగీకరించాడు. అతడు ఈ సంగతిని ముందుగానే చేసియున్నట్టయితే, అంత నిరీక్షణ లేనివాడుగా ఉండకపోవచ్చు.

జీవితంలో ముందుగానే దేవుని పక్షంగా ఉన్నట్టు – ఏ విధమైన సందిగ్ధం లేకుండ ప్రదర్శించి ఉండవలసియుంటుంది. సమాధానం, సంతోషం, ఆనందం అనేవాటిని కనుగొనడానికి అదే విధానం!

## దైవిక సహవాసము

## (1 సమూ. 3:19)

తన జీవితంలో, సమూయేలుకు ఎడతెగని సహచరుడు దేవుడైన యెహోవా. ఆయనతో మనకున్న సహవాసము సమూయేలుకు ఉన్నదానితో సమాంతరంగా ఉండాలి.

1. కారణం – సమూయేలు దేవునితో “సమ్మతించాడు” (ఆమోసు 3:3), అతని జీవితమంతా దేవుని చిత్తాన్ని జరిగించడం చుట్టు తిరిగింది.
2. ప్రతిఫలము – సమూయేలు ఆశీర్వాదాలను, పలుకుబడిని, మర్యాదను, అధికారాన్ని అనుభవించాడు; దేవుని ప్రసన్నతలోని నిజ రూపాన్ని అతడు ఇశ్రాయేలునకు తెచ్చాడు.
3. నిడివి – దేవునితో తన సహవాసాన్ని తొలుతనే ఆరంభించి, దానికి యింకా ఎన్నడు అతడు తుది పలుకలేదు.
4. భద్రత – “అతని మాటలలో ఏదియు తప్పిపోలేదు.”

## ప్రభువుతో జీవించుట

## (1 సమూ. 3:19-4:1ఎ)

నిరంతరం దేవుని గృహములో నివసించడం దావీదు వాంఛయైయుండి, సమూయేలు యొక్క దైవభక్తిగల జీవితంవలన అది పురికొల్పబడియుండవచ్చు. “తన జీవిత దినము లన్నిటను” సమూయేలు దేవుని మందిరంలో జీవించినవాడు. దేవునితో నడవడంవలన ఈ ఫలితాలు వచ్చాయి:

1. సాంఘీకంగాను, మానసికంగాను, ఉద్వేగంగాను మరియు ఆత్మ సంబంధంగా గాను అతని అభివృద్ధి అన్ని విధాలుగా పెంపొందింది (3:19ఎ; 2:26)
2. అతని మాటలు సత్యమైనవి, నెరవేర్చబడినవి (3:19బి)
3. గౌరవింపబడిన దైవజనుడుగా అతని ప్రభావము ఇశ్రాయేలు అంతటను వ్యాపించింది (3:20; 4:1)
4. అతని జీవితం దేవుని హాజరుపరచేలా చేసింది – మరియు ఇశ్రాయేలు దేవుని

ప్రసన్నతను అనుభవించేలా చేసింది (3:21)

5. అతని జీవితం అధికారాన్ని ఉపయోగపరచింది. అది ప్రదర్శింపబడలేదు కాని అది సహజంగానే వచ్చింది (4:1)

## అద్భుతమైన ప్రశంస

## (1 సమూ. 3:21)

సమూయేలును బట్టి దేవుడైన యెహోవా ప్రసన్నత షిలోహులో ఉంది. ఇది ఆశ్చర్యం కలిగించే శ్లాఘ్యము. దేవుని ప్రసన్నత సమాజంలో తెలియబడునట్లు మనం కూడా చేయగలం! ఇలా చేయగోరితే సమూయేలులో ఉన్న మంచితనాన్ని అనుకరించుదాం.

1. దేవుని పట్ల అతని ఎడతెగని భక్తి (3:19)
2. అతని సత్య సంధత్వపు భాష (3:19)
3. అతని అనుదిన ప్రవర్తన

మనం ఈ దైవలక్షణాలను అనుకరించేటప్పుడు ఈ లక్షణాలు కలిగిన వాళ్ళతో మనం కలసివుంటే దేవుడు నిజమై కనిపిస్తాడు.

## అతి త్వరగా మతంలో స్థిరపరిచేవి

## (1 సమూ. 4:1-11)

త్వరితమైన సులభమైన పరిష్కారం కొరకు ఇశ్రాయేలు ఎదురు చూస్తుంది. మందసాన్ని తిరిగి తన మధ్యకు తీసికొనివస్తే సమస్యలన్నీ మంత్రంలా పరిష్కరించ బడతాయని ఆమె తలంపు అయితే, అది అలా జరుగలేదు. అలాగే నేడు అనేకులు సమస్యలకు “త్వరిత పరిష్కారాలను” ఎదురు చూస్తూ తప్పిపోతూ ఉంటారు. “త్వరగా స్థిరపరచేవి” ఎందుకు పనిచేయవు?

1. పరిష్కారాలకు లోతైన మారుమనస్సు మరియు మారిన హృదయం కావాలి. త్వరగా స్థిరపరచేవి పైపైన జరిగే పనులు.
2. పరిష్కారాలకు కష్టించే పని, తనను తాను ఉపేక్షించుకొనడం అనేవి కావాలి. “నేను దేనిని ఎక్కువగా మార్చుకోనవసరం లేదు” అనే భ్రమలో త్వరగా స్థిరపరచేవి ప్రవేశిస్తాయి.
3. సమస్యలకు అటు దేవునిగాని, యిటు మరి ఎవరినైనాగాని నిందించడం పరిష్కారం కానేరదు. వ్యక్తిగతమైన తప్పులను ఒప్పుకొనడం అందుకు అవసరమై ఉంటుంది. వ్యక్తిగతమైన లెక్క అప్పగించవలసిన బాధ్యతను త్వరగా స్థిరపరచేవి అవసరం లేదు అంటాయి!

అనేక మంది మతంలో నిజమైన ఎల్లప్పుడు నిలిచియుండే మార్పును చేసుకొనడానికి అనేక మంది ప్రయత్నించరు. వారు ఎల్లప్పుడు త్వరగా స్థిరపరచే వాటిమీద ఆధారపడుతూ ఉంటారు. అలాటి వారు ఆపదలను ఆహ్వానిస్తూ ఉంటారు (4:11).

## నిజమైన సౌందర్యపు రహస్యం

## (1 సమూ. 25:3)

అబీగయీలును సుందరవతియగు స్త్రీగా అంగీకరించాలి. ఆమె అంతరంగంలో కూడా అందమైనదే.

1. అబీగయీలు అంతరంగమందు రమ్యమైనది ఎందుకో వివరించే ఒక కారణం: ఆమె విశ్వాసం!
2. తన విశ్వాసాన్నిబట్టి, అబీగయీలు యొక్క సౌందర్యము ప్రకాశమానమైన ఆమె స్వభావము, సంతోషకరమైన ఆమె ప్రసన్నత, కోపంగా ఉన్నవారిని నిమ్మళింపజేయు సామర్థ్యంగలదై ఉంది.
3. ఈ గుణగణాలను బట్టి, ఆమె ఎవరిని సదర్శించిందో వారికి ఆమె నిజమైన దీవెనగా నిలిచియుంది (25:32).

దైవభక్తి గల స్త్రీ తన అంతరంగ సౌందర్యం వల్ల దేవుని ఉద్దేశాన్ని నెరవేరుస్తుంది. నిజమైన సౌందర్యపు రహస్యాన్ని ఆమె కనుగొంటుంది.

## కోపమును తగ్గించడానికి

## (1 సమూ. 25:24-31)

దావీదు బహుగా కోపించాడు. అతడు ప్రతిచర్యకు దిగబోతున్నాడు. అలాటి కోపాన్ని తగ్గించడానికి ఒక స్త్రీ ఏమి చేయగలదు, చెప్పగలదు? అబీగయీలు మన ఉదాహరణమై ఉంది.

1. కోపించినప్పుడు మనుష్యులను వినయముతో సంధించు (25:24).
2. నీ లోపాలను అంగీకరించి, గాయపరచినందుకు వ్యక్తిగతంగా నిందను అంగీకరించు (25:28).
3. విషయంలోనికి దేవుని తీసికొని రమ్ము (25:29–31).
4. క్షమాపణను ఆనందంతో స్వీకరించు (25:32, 33).
5. విషయం వివరించడానికి స్పష్టమైన మాటలు వినియోగించు, మరియు శ్రద్ధగా ఆలకించు (25:24, 35).

## దేవునితో బంధింపబడి ఉండడం

## (1 సమూ. 25:29)

తన జీవితం దేవునితో బంధింపబడియున్నట్టు దావీదు జీవించిన విషయాన్ని అబీగయీలు తెలిపింది. సన్నిహితమైన సహవాసం మహా గొప్ప ఫలితాలను ప్రసాదిస్తుంది:

1. తనకు అభ్యంతరం కలిగించిన వారి మాటను అతడు ఆలకిస్తాడు (25:27).
2. అతడు నిలిచియుండు గృహమైయుంటాడు (25:28).

3. అతడు దేవుడైన యెహోవా యుద్ధాలు చేస్తాడు (25:28).
4. తన కార్యాలలో చెడు సంభవింపకుండ అతడు కాచుకొంటాడు (25:28బి).
5. దుష్టులైన మనుష్యులనుండి అతడు కాపాడబడతాడు (25:29).

నమ్మకత్వమైన జీవితం ఈ జీవితంలోను రాబోవు జీవితంలోను బహుమానాలను తెస్తుంది.

## దైవికమైన కాపుదల
## (1 సమూ. 25:29)

తనతో సహవాసమున్న వారిని దేవుడు దైవికంగా కాపాడతాడు.

1. దైవికమైన కాపుదలకు షరత్తు: మనం దేవునితో బంధింపబడియుండవలసిందే.
2. దైవికమైన కాపుదల యొక్క కార్యము: మనలోని దుష్టత్వాన్ని తొలిగిస్తుంది. ఈ కాపుదల వాస్తవమైయుంది; దీనిని గూర్చి ఏ ప్రశ్నయు ఉండకూడదు.

## దేవుని సేవకులు
## (1 సమూ. 25:32)

అబీగయీలు యొక్క సహాయాన్ని బట్టి దావీదు కృతజ్ఞతగలవాడై, తన సహాయానికి వస్తున్నందుకు అతడు దేవుని స్తుతించాడు.

1. మనకు సహాయపడడానికిని, తప్పులో ఉన్నప్పుడు మనలను సరిదిద్దడానికిని దేవుని కరుణాహస్తమువలన ఆయా ప్రజలు ఉపయోగపడతారు.
2. అలాటి దేవుని పరిచారకులను మనం ఆహ్వానించి వారి మాటలు ఆలకించాలి.
3. ఈ సేవకులు మనకు సహాయపడిన తరువాత, ఆయన మనపట్ల చూపే శ్రద్ధను బట్టి దేవునికి స్తుతి చెల్లించడం అనేది కలగాలి.

## మూడు రకాలైన దీవెనలు
## (1 సమూ. 25:32, 33)

అబీగయీలు సహాయం విషయంలో దావీదు అభినందించువాడైయున్నాడు అది మూడు విధాలైన దీవెనలయైయున్నట్టు అతడు లెక్కించాడు.

1. లక్ష్యపెట్టుతూ, పాలించుతూ, సహాయం చేస్తున్న దేవుని ఆశీర్వాదం
2. మానవ గ్రహింపు లేక "విచక్షణా జ్ఞానపు" ఆశీర్వాదం
3. మనలను సంధించునంతగా లక్ష్యపెట్టే పరిశుద్ధుల యొక్క ఆశీర్వాదం

## సమూయేలు: అంకితానికి ఉదాహరణ

దేవునిచే చేయబడిన అంకితానికిని, సమర్పణకును సమూయేలు యొక్క కథ నిరంతర చరిత్రగా ఉంది. అతడు గర్భాన పడింది మొదలుకొని భూ సంబంధమైన సమాధికి చేరేవరకు, అతడు సమర్పణతో కూడి ఉన్నాడు.

1. తన బాల్య దినాల్లో ఆతురత కలిగి ఉన్నాడు (2:11, 18–21; 3:1–21).
2. వయస్సు వచ్చిన సంవత్సరాల్లో అతడు స్థిరంగా ఉన్నాడు (7:1–17).
3. తన పసిడి సంవత్సరాలలో అతడు సంతుష్టిగా ఉన్నాడు (8:1నుండి; 9:15–10:25; 12:1–25).
4. మరణానికి సగౌరవం కలిగింది (25:1; 28:12–19).

అతని జీవిత చరిత్ర దేవుని వెంటాడే సమస్త వయస్కులను సమర్పణతో నిలిచేలా సవాలు చేస్తుంది.

## పిల్లలలో వ్యత్యాసం

ఒకే యింటిలో, ఒకే పరిస్థితుల ప్రభావం క్రింద ఎదిగిన పిల్లలు సంపూర్ణంగా వ్యత్యాసంగా కన్పించడం ఆశ్చర్యంగా ఉంటుంది.

1. సమూయేలు దైవభక్తిగలవాడు, సమర్పణతో కూడి, పరిశుద్ధుడైయుండి, గౌరవించబడి – దేవునికి సమర్పింపబడినవాడుగా రూపొందాడు.
2. హొఫ్నీ, ఫీనెహాసులు – సమూయేలుకు బద్ధ విరుద్ధమైన ప్రవర్తన గలవారు – వారు అపవాదికి అంకితమైన మనుష్యులు.

ఈలాటి వ్యత్యాసానికి అవకాశం కలిగించే కారణాలేమైయుంటాయి? సమూయేలు యొక్క ఆరంభ సంవత్సరాలు తనయందు దేవుని సూత్రాలు నాటుకొనడంలో గడుపబడ్డాయి (1:22, 23; 3:13). నిర్ణయాలు తీసికొనవలసిన తరువాత సంవత్సరాలలో, తాను ఏ మార్గాన్ని వెంబడిస్తాడో దాన్ని అనుసరించడానికి ప్రతివాడు తనకై తాను తీర్మానం తీసికొన్నాడు (2:12, 26).